రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు విద్యార్థిని ఎంపిక

విద్యార్థిని అమ్ములు

వెల్దండ, డిసెంబర్ 19 : రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు మండల కేంద్రంలో మాడల్‌స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు కరాటే మాస్టర్ చంద్ర శేఖర్ తెలిపారు. మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లాలో నిర్వ హించిన ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలకు ఎంపి కలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వెల్దండకు చెందిన బొక్కల అమ్ములు అనే మోడల్‌స్కూల్ విద్యార్థిని పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన అండర్-17 విభాగంలో తైక్వాండో ఎంపిక పోటీల్లో విద్యార్థిని అమ్ములు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపిక చేశారు. దీంతో విద్యార్థిని ప్రిన్సిపాల్ పుష్పలత, చంద్రశేఖర్, అధ్యాపకులు అభినందించారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

ఊర్కొండ, డిసెంబర్19 : అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిం చిన తరువాత మండలం కేంద్రంలో పబ్బతి ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రేవల్లి గ్రామానికి చెందిన అయూ బ్‌పాషా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గెలిస్తే ఆంజనేయస్వామి ఆలయా నికి పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యేకు విషయం తెలియడంతో మండల కేంద్రానికి చేరుకున్నారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు,బీఆర్ అంబేడ్కర్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంజ నేయస్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

నిబంధనల మేరకే..

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

ఉప్పునుంతల, డిసెంబర్19: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని మంగళవారం ఎక్సైజ్ అధికారులు ఏఈఎస్ సుధాకర్, సీఐ జనార్దన్ పరిశీలించారు. ఉప్పునుంతల నుంచి అచ్చంపేటకు వెళ్లే మార్గంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠ శాల సమీపంలో మద్యం షాపు ఏర్పాటు చేయడంతో విద్యార్థు లకు ఇబ్బందిగా ఉందని ఉపాధ్యాయులు డీఈవోకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. పాఠశాలకు 100 మీటర్ల దూరంలో మద్య షాపులు ఉండకూ డదన్న నిబంధనలు ఉన్నాయని, అయితే నిబంధనల మేరకే 150 మీటర్ల దూరంలో వైన్‌షాపు ఏర్పాటు చేశారన్నారు. ఉపాధ్యా యుల సూచన మేరకు పైఅధికారులకు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రామానుజన్‌కు భారతరత్న ప్రకటించాలి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 19 : ఆధునిక ఫిజిక్స్‌లో అనువర్తనా లుగా వుండే గణిత సిద్ధాంతాలను ప్రతిపాదించిన విదేశీ మేధా వులు మెచ్చిన విశ్వమేధావి శ్రీనివాస రామానుజన్‌కు భారతరత్న ప్రకటించాలని ఫిజిక్స్ ఫ్యాకల్టీ అరుణ్‌కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రామానుజన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ కళాశాలలో 'రామానుజన్ -ది మ్యాన్ ఆఫ్ ఇన్ఫినిటీ' అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన జితేందర్‌రెడ్డి, శివరాం, అయి జాజ్ షరీఫ్, మెహబూబ్‌లకు బహుమతులు అందజేశారు.

హోంసీడ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

తిమ్మాజిపేట, డిసెంబర్ 19 : గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో హోంసీడ్‌కు ప్రాధాన్యతను ఇవ్వాలని ఎంపీడీవో కరుణశ్రీ సూచించారు. మంగళవారం మండలంలో ఆర్‌సీతండా, ఆవంచ, బుద్ధసముద్రం, నేరళ్లపల్లి గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. గ్రామ లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను పెంచాలని, ఇందులో అన్నిరకాల పండ్లు, పూలమొక్కలు ఎక్కువగా ఉండాలన్నారు.

మురుగు ఇలా.. నడిచేది ఎలా ?

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 19 : నాగర్‌క ర్నూల్ మునిసిపల్ పరిధిలోని ఎండబెట్ల అయిన 1వ వార్డులోని అంబేడ్కర్ విగ్రహం ముందున్న ప్రధాన రహదారి పక్కన మురుగునీరు రోడ్డు పారు తుంది దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాదులు ప్రభలుతుండడంతో ప్రజలు మరింత భయభ్రాంతు లకు గురవుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యా దులు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. మురుగునీరు మొత్తం రోడ్డుపై పారుతుండడంతో స్థానికులు ప్రతి రోజు మురుగునీటి మధ్య సహజీవనం సాగిస్తు న్నారు. రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరి స్తున్నాయి. అధికారులు ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు స్థానికుల నుంచి విన్పిస్తున్నాయి. ప్రతిరోజు గల్లిలో మురుగు నీరు ప్రవహిస్తుండ డంతో మా తలరాతలు ఇంతేనంటు కాలం గడుపు తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు విపరీతంగా ఉండడంతో మలేరియా, పైలేరియా, డెంగ్యూ తదితర రోగాల భారిన పడి ఆసుపత్రుల చుట్టూ క్యూలు కట్టే పరిస్థితులు ఉన్నాయి. మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. కల్వకుర్తి, తాడూరుతో పాటు తది తర పట్టణాలకు వెళ్లే ఈ ప్రధాన రహదారిపై మురుగు నీరు పారుతుండడంతో వాహన దారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని మురుగునీరు పారకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాగర్‌కర్నూల్ - కల్వకుర్తికి వెళ్లే ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు

ఇబ్బందులు పడుతున్నాం

డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతుండడంతో రోడ్డు పక్కన ప్రవహిస్తుండ డంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. రోడ్డుపై నీరు పారకుండా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేస్తే రోడ్డుపై నీరు ప్రవహించకుండా ఉంటుంది. నాగ ర్‌కర్నూల్ నుంచి కల్వకుర్తికి వెళ్లే ప్రధాన రోడ్డు ఇలా ఉండడంతో ప్రయా ణికులు ప్రమాదాలకు గురయ్యే సంఘటనలు లేకపోలేవు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన కన్పించలేదు. అధికారులు స్పందించి రోడ్డుపై మురుగునీరు పారకుండా తగు చర్యలు తీసుకోవాలి.

- వంగా శ్రీనాథ్‌బాబుగౌడ్, ఎండబెట్ల

గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్

- పీహెచ్‌సీ కేంద్రాల ఆకస్మిక తనిఖీలు
- జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 19: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దవాఖాన రికార్డులు , రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా గ్రామాల్లో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ దవాఖానలో వైద్య సేవలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కాన్పు ప్రభుత్వ దవాఖానలో జరిగేలా ఏఎన్ఎంలు చొరవ తీసుకో వాలని సూచిం చారు. మళ్లీ కరోనా లక్షణాలు కనిపి స్తున్నాయని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్ర త్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మీనర్సింహ గౌడ్, బాలాజీ సింగ్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా జాబితాను రూపొందించాలి

అమ్రాబాద్, డిసెంబర్ 19: వచ్చే గ్రామ పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా పారదర్శకంగా రూపొం దించాలని తాసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాల యంలో బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1 జనవరి 2024 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఫాం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఫాం 7 ద్వారా డబుల్ పేరు, మృతి చెందిన వారి పేర్లు, పెండ్లి చేసుకొని వెళ్ళిన మహిళల పేర్లు తొలగించాలని సూచించారు. ఫాం 8 ద్వారా ఓటర్‌కార్డులో తప్పులు ఉంటే సరి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఓటరు జాబితాలో తప్పులు ఉన్నట్లు ఫిర్యా దులొస్తే అందుకు బీఎల్‌వోలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చ రించారు.

పోర్టబుల్ గ్రేడర్‌తో చిరుధాన్యాల ప్రాసెసింగ్

పోర్టబుల్ గ్రేడర్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

బిజినేపల్లి, డిసెంబర్ 19 : వ్యవ సాయంలో పోర్టబుల్ గ్రేడర్ పని విధానం, దాని వలన కలిగే లాభా లను విజ్ఞాన శాస్త్రవేత్త జోష్ణ వివరిం చారు. కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో పోర్టబుల్ గ్రేడర్‌తో చిరుధాన్యాల ప్రాసిసింగ్‌పై ఆమె మంగళవారం మండలంలోని ఖానా పూర్ గ్రామంలో చిరుధాన్యాల ప్రాసె సింగ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోర్ట బుల్ గ్రీడర్ పని విధానంపై కలిగే లాభాలను వివరించారు. చిన్నస న్నకారు రైతులు చిరుధాన్యాలను పండించి పంట కోసిన తరువాత గ్రేడింగ్ చేయకపోవడం, రాళ్లు మట్టి పెడ్డలు చిన్న గింజలు బెండలు తీసి వేయకుండా మార్కెట్లో విక్రయిం చడం వలన ధాన్యం ధర చాలా తక్కువ పడుతుందన్నారు. అదేవి ధంగా రైతులకు చాలా తక్కువ లాభం వస్తుందని తెలిపారు. ఇంట్లో కూర్చోని సాంప్రదాయ పద్ధతిలో చాట, జల్లెడలను ఉపయోగించడం వలన చాలా సమయం పడుతుంద న్నారు. పోర్టబుల్ గ్రేడర్‌తో మనం గ్రేడింగ్ చేస్తే పొలంలోనే ధాన్యాన్ని శుభ్రపరచి చాలా తక్కువ సమ యంలో ఎక్కువ ధాన్యాన్ని రాల్లు పుల్లలు, ఇతర ధాన్యాలను తీసివేసి ఒకే రకమైన సైజు కలిగిన శుభ్రపర చిన ధాన్యాన్ని ఎక్కువ ధరకు రైతులు అమ్ముకోవడం వలన కొంత అదనపు ఆదాయం వస్తుందన్నారు. అంతేకాకుండా సాంప్రదయమైన జల్లెడలు పట్టడంతో చాలా నైపుణ్యం కావాలి, కాని ఈ పోర్టబుల్ గ్రేడర్ వాడాలి అంటే ఇలాంటి కరెంటు ఖర్చు లేకుండా, ఎప్పుడైన ఎక్కడైన కూడా సులభంగా మనం వాడుకోవ డానికి వీలుగా ఉంటుందన్నారు.

ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా ఉంటాం

అచ్చంపేట,డిసెంబర్19: ఆపదలో ఉన్న ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకుంటామని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. డిండి చింతపల్లి పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయుడు సతీశ్ కుటుంబాన్ని మం గళవారం ఆయన పరామర్శించి సంఘం తరపున రూ. 1,57,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బీచ్యానాయక్, లాల్‌సింగ్, జిల్లా అధ్యక్షుడు సూర్య శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి సురేందర్ రెడ్డి, మండలాల నాయకులు ఉన్నారు.

దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించాలి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 19 : జిల్లాలో దివ్యాంగుల శాఖ పూర్తిగా నిర్వీర్యం అయిపో యిందని నాగర్‌కర్నూల్ జిల్లాలో మాత్రం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని సంఘం జిల్లా అధ్యక్షుడు గౌతమ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లా డుతూ.. జిల్లాల్లో అంతర్జాతీయ దివ్యాంగుల మాసం సందర్భంగా అవార్డుల దరఖాస్తు కోసం ప్రకటనలు జారీ చేయడం, క్రీడా పోటీలు నిర్వహించడం, దివ్యాంగులతో సమావే శాలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపడుతుండగా అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టం అవుతున్నదన్నారు.వెంటనే సంబంధితశాఖ పట్టించుకొని సమస్యలపై స్పందించాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ఒక నాగర్‌కర్నూల్ జిల్లాలో మాత్రమే అంతర్జాతీయ వికలాంగుల దినో త్సవం నిర్వహించడం లేదన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 19: పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలాలక్ష్మిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకర్నాముల, పెద్దకొత్తపల్లి, కుడికిల్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు విరివిగా మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. పకృతిలో లభించే వనరులను పరిరక్షించి భావితరాలకు అందించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, హెచ్ఎం మదిలేటి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

అమ్రాబాద్, డిసెంబర్ 19 : మండల కేంద్రంలోని డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరా నికి కామర్స్-1, తెలుగు-1, వృక్షశాస్త్రం-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55శాతం మార్కులు సాధించి ఉండాలని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50 శాతం మార్కులు ఉన్న వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్య ర్థులు ఈ నెల 20వ తేది నుంచి 23వ తేది సాయంత్రం 4 వరకు కళాశాలకువచ్చి దర ఖాస్తులు అందజేయాలని ఆయన కోరారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

కల్వకుర్తి, డిసెంబర్ 19 : పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో బుధవారం ఆమన గల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. కంటిచూపు మందగించిన వారు, కంటిశుక్లాలు ఉన్నవారు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డుతో వైద్యశిబిరానికి హాజరుకావాలని వారు చెప్పారు. పరీక్ష అనంతరం ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

గురుకులాల్లో దరఖాస్తులు

తిమ్మాజిపేట, డిసెంబర్ 19 : తెలం గాణ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకు లాల్లో ఐదవ తరగతి, ఇంటర్‌లో చేరేం దుకు దరఖాస్తులు చేసుకోవాలని స్వేరో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు విజ య్‌కుమార్ ప్రకటనలో కోరారు. పేద విద్యార్థులకు ఇది చక్కని అవకాశమన్నారు. 5వ తరగతిలో చేరేందుకు వచ్చే ఏడాది జనవరి 6 వరకు, ఇంటర్ ప్రత్యేక కళాశా లలో చేరేందుకు జవరి 15వరకు అవకాశం ఉందన్నారు. అర్హులైన విద్యార్థులంతా దర ఖాస్తులు చేసుకోవాలని కోరారు.

అరుణాచలానికి బస్సు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 19 : తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు ఈ నెల 26న నాగ ర్‌కర్నూల్ డిపో నుంచి సూపర్‌లగ్జరి బస్సు బయల్దేరుతుందని డిపో మేనేజర్ దేవరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. డిసెం బర్ 24న రాత్రి 9గంటలకు జిల్లా కేంద్రం బస్టాండ్ నుంచి బస్సు బయల్దేరి 25న ఉద యానికి తమిళనాడులోని కాంచి పురానికి చేరుకొని అమ్మవారి దర్శనం అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నానికి వేలూరు గోల్డెన్ టెంపుల్‌కు చేరుకొని దర్శనం అనంతరం సాయంకాలానికి అరు ణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచ లేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ, దర్శనం అనంతరం 26 మధ్యాహ్నం 2గంటలకు తిరుగు ప్రయాణంగా బయలుదేరి డిసెం బర్ 27వ తేది ఉదయం 5గంటలకు నాగ ర్‌కర్నూల్‌కు చేరుకుంటుందని తెలిపారు.

బీమా చెక్కు అందజేత

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 19 : మున్సి పాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హెచ్ఎం బిచ్చారావు కుటుంబానికి ఎస్ బీఐ బ్యాంకు అధికారులు మంగళవారం రూ.15 లక్షల బీమా చెక్కును వారి కుటుంబానికి అందజేశారు. ఈ సంద ర్భంగా జోగులాంబ రీజనల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఉద్యోగు లకు ఎస్‌జీఎస్‌పీ ఖాతా వరంగా మారిం దన్నారు. నాగర్‌కర్నూల్ మెయిన్ బ్రాంచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చెక్కు అందజేశామని తెలిపారు. అదేవి ధంగా ప్రభుత్వ శాలరీ ప్యాకేజీ ఎస్‌జీఎ స్‌పీ ఖాతా నుంచి మారితే ఖాతాదారు లకు మంచి ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. జీరో బ్యాలెన్స్ పొదుపు ఖాతా, ఏటీఎం నుంచి నగదు ఎన్ని పర్యాయాలైన చార్జీలు లేకుండా డ్రా చేసుకోవచ్చున్నారు.

ఇండ్లస్థలాలు ఇవ్వాలి

పెంట్లవెల్లి, డిసెంబర్ 19: మండల కేంద్రంలో సర్వే నెంబరు 22,27లో ఉన్న 14.36 ఎకరాల ప్రభుత్వ భూ మిలో అర్హులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వ తాలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కా ర్యదర్శి కురుమయ్య అధ్యక్షతన నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు పోరాటాలు చేసి ప్రభుత్వ స్థలం లో గుడిసెలు వేసుకున్నారన్నారు. ఆ స్థ లాల్లోనే ప్రభు త్వం ఇందిరమ్మ ఇండ్లు ని ర్మించి ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు ఈశ్వర్, శివవర్మ, దశరథం, హనుమంతు, ఎల్లాగౌడ్, చిట్టెమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొ న్నారు.

ఆలయంలో చోరీ

- స్వామివారి వెండి కిరీటం అపహరణ

చిన్నంబావి, డిసెంబర్ 19: ఆల యంలో చోరీ జరిగిన ఘటన మండలం లోని బెక్కెంలో చోటుచేసుకున్నది. పోలీ సుల కథనం మేరకు బెక్కెం గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమ వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి స్వామివారి వెండి కిరీటం అప హరించినట్లు తెలిపారు. గ్రామస్తుడు కె.కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు మంగళ వారం కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ మహబూబ్‌నగర్ నుండి భూత్పూర్ వెళ్ళే మెయిన్ రోడ్‌కు అతి దగ్గరలో తక్కువ ధరలో ప్లాట్లు లభించును. అడ్రస్ : కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357
NT-MBNR - 317664

WANTED
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

EMI PLOTS
★ EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★ మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

డ్రమ్‌సీడర్ పద్ధతిపై అవగాహన

తాడూరు, డిసెంబర్ 19 : మండలంలోని ఇంద్రకల్ గ్రామంలోని రైతువేదిక భవ నంలో జిల్లా వ్యవసాయాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం రైతులకు డ్రమ్‌సీ డర్ టెక్నాలజి వరిసాగు విధానంలో మెలకువలు, విధానాలపై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సాయిరమేశ్ మాట్లాడుతూ రైతు లకు ఈ పద్ధతిలో వరిసాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు తర్వాత అవలంబించే విధానాలపై వివరించారు. ఆసక్తిగల రైతులు చర్లఇటిక్యాల, అల్లిపూర్ గ్రామ పంచా యతీలో డ్రమ్‌సీడర్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల రైతులు 250 రోజుకు రెంటల్ పద్ధతిలో తీసుకొని ఉపయోగించుకోగలరని తెలిపారు. సమావేశంలో వ్యవసాయాధికారులు శివప్రసాద్, రైతులు తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, డిసెంబర్ 19 : వరి సాగులో డ్రమ్ సీడర్ పద్ధతి పాటించడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి నాగరాజు అన్నారు. మండలం లోని మొలచింతపల్లి రైతు వేదికలో మంగళవారం డ్రమ్ సీడర్ సాగు విధానంపై రైతు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్‌సీడర్ పద్ధతి ద్వారా కూలీలు, విత్తన ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు. విత్తనాలు వరుస క్రమంలో పడడం వల్ల మొక్కకు గాలి, వెలుతురు భాగా తగులుతుందన్నారు. కార్య క్రమంలో ఏఈవోలు శిరిషారాణి, సుధారాణి, అంబిక, మౌనిక, రాముడు, శ్రీకాంత్, మోహన్‌కుమార్, రేవతి, విష్ణుకుమార్ రైతులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ డిపో మేనేజర్‌గా ఉమాశంకర్

కొల్లాపూర్, డిసెంబర్ 19 : కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎస్. ఉమాశంకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతిపై కొల్లాపూర్ డిపో మేనేజర్‌గా నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డీఎం రాజేశ్వర్ బస్ భవన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డీఎం రాజే శ్వర్, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉమాశంకర్‌ను డిపో సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఏడీసీ ఖాజామైనొద్దీన్, రామయ్యాయాదవ్ పాల్గొన్నారు.

నిజామాబాద్ మార్కెట్ యార్డు సందర్శన


పసుపును పరిశీలిస్తున్న ఏఎంసీ పాలకవర్గం

కొల్లాపూర్, డిసెంబర్ 19: కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మంగళవారం నిజామాబాద్ మార్కెట్ యార్డును సంద ర్శించారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డుకు రైతులు తెచ్చిన పసుపును పరిశీలించి క్రయ విక్ర యాలు, మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం చేపట్టిన చర్యల గురించి మార్కెట్ కార్యదర్శిని అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్,కమిటీ కార్యదర్శి రాములు, డైరె క్టర్లు నాగిరెడ్డి, రాము, రామకృష్ణ, సాయిబాబా, రఫీ యొద్దీన్, దశరథం,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు


కొల్లాపూర్ రామమందిరంలో భక్తి పాటలను ఆలపిస్తున్న భక్తులు

కొల్లాపూర్, డిసెంబర్ 19: పట్టణంలోని వివిధ ఆల యాల్లో ధనుర్మాస పూజలు భక్తి శ్రద్ధలతో కొనసాగు తున్నాయి. మంగళవారం పట్టణంలోని రామమం దిరం, మాధవస్వామి ఆలయం, వెంకటేశ్వరా లయంలో తిరుప్పావై సేవ,కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు తరలి వచ్చి స్వామివార్ల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసా దాలు స్వీకరించారు. అనంతరం ఆలయం దాత లు అన్నదానం కార్యక్రమా న్ని నిర్వహించారు. ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.